# LOS ANGELES కౌంటీ రిజిస్ట్రార్-రికార్డర్/కౌంటీ క్లర్క్

## భద్రత

**Los Angeles కౌంటీ ఓటర్లకు సురక్షితమైన, ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటింగ్ అనుభవాన్ని అందించడం.**

**ఓటింగ్ సొల్యూషన్స్ ఫర్ ఆల్ పీపుల్ (VSAP) (ప్రజలందరికీ ఓటింగ్ పరిష్కారాలు) మోడల్ ఓటర్లందరికీ సురక్షితంగా మరియు పారదర్శకంగా ఉండేలా రూపొందించబడింది. ఎలక్షన్ సమగ్రతను మరియు ఓటింగ్ ప్రక్రియను రక్షించే వివిధ వ్యవస్థ అంశాలు ఉన్నాయి.**

### సెక్యూర్ డిజైన్

బ్యాలెట్ మార్కింగ్ పరికరం (BMD) ఓటరు ధృవీకరించదగిన పేపర్ బ్యాలెట్‌ను ప్రింట్ చేస్తుంది. ఓటరు ఎంపికలు మనిషి చదవగలిగే టెక్స్ట్‌లో ప్రింట్ చేయబడతాయి మరియు అవి అధికారిక ఓటు యొక్క రికార్డు. డిజైన్ ద్వారా, BMD ఏ నెట్‌వర్క్‌కు లేదా ఇంటర్నెట్‌కు కనెక్ట్ చేయబడదు. ఇది ఎటువంటి ఓటరు డేటాను లేదా ఓట్ల ట్యాలీని స్టోర్ చేయదు.



### ప్రైవేట్ మరియు గోప్యమైనది

ఈపోల్‌బుక్స్‌లోని ఓటరు సమాచారం BMDకి లేదా ఓటు లెక్కింపు వ్యవస్థకు కనెక్ట్ చేయబడదు. ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడానికి అవి ఒకదానినుంచి ఒకటి స్వతంత్రంగా ఉంటాయి. ప్రింట్ చేసిన బ్యాలెట్లలో ఏవిధమైన ఓటరు సమాచారం ఉండదు.



### బహుళ-ముఖ యాక్సెస్ కంట్రోల్స్

Los Angeles కౌంటీ రిజిస్ట్రార్-రికార్డర్/కౌంటీ క్లర్క్ కార్యాలయం ఓటింగ్ ప్రక్రియ యొక్క ప్రతి దశకు తగిన భద్రతా విధానాలను నిర్వహిస్తుంది. అనధికారిక యాక్సెస్ సంభావ్యతను తగ్గించడానికి ఎలక్షన్ సిబ్బంది యూజర్-స్పెసిఫిక్ క్రెడెన్షియల్స్ (వినియోగదారు-నిర్దిష్ట అర్హతలు) కలిగి ఉంటారు. ఇంటిగ్రేటెడ్ బ్యాలెట్ బాక్స్ (IBB) మరియు సున్నితమైన ఎలక్షన్ పరికరాలపై తాళాలు మరియు ట్యాంపర్-స్పెసిఫిక్ (తారుమారు చేయడం స్పష్టంగా కనిపించే) సీలులను ఉపయోగం అన్ని ఎలక్షన్ల సమగ్రతను కాపాడుతుంది మరియు ధృవీకరించదగిన కస్టడీ యొక్క క్రమమును నిర్ధారిస్తుంది.



### పారదర్శకత మరియు ప్రాప్యత

కొత్త ఓటింగ్ అనుభవం, ధృవీకరణకు ముందు ఎలక్షన్ కాన్వాస్ వ్యవధిలో నిర్వహించబడే బ్యాలెట్ల యొక్క 1% మాన్యువల్ ఆడిట్ ను నిర్వహించడం ద్వారా ఎలక్షన్ ప్రక్రియకు పారదర్శకతను మరియు ప్రజల ప్రాప్యతను నిర్ధారిస్తూ, సిస్టమ్ బలహీనతలకు వ్యతిరేకంగా అవసరమైన రక్షణను పొందుపరిచింది.



Rev. 4/2022